RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 347 - పేజీలు : 8- వెల :3 గురువారం 9 , మే 2024

## హై లైట్స్

### విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టును అనుమతి కోరిన ఏపీ సీఎం జగన్



అమరావతి – వాస్తవ తెలంగాణ : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో ఈనెల 13న జరుగనున్న ఎన్నికల పోలింగ్ అనంతరం విదేశాలకు వెళ్లనున్నారు. ఈనెల 17 నుంచి జూన్ 1వ తేదీ వరకు లండన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ దేశాలకు వెళ్లేందుకు అనుమతి కావాలంటూ బుధవారం సీబీఐ కోర్టులో అనుమతి కోరారు. దేశాలకు అనుమతి కోరుతూ బెయిల్ షరతు సడలించాలని కోర్టును కోరారు. పలు కేసుల్లో ఉన్న జగన్ దేశం విడిచి వెళ్ల వద్దని గతంలో కోర్టు ఆదేశాలు జారీ చేసింది . ఈ సందర్భంగా సీబీఐ కౌంటర్ వేయాలని కోర్టు ఆదేశిస్తూ విచారణ రేపటికి వాయిదా వేసింది.

## ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం..




వాస్తవ తెలంగాణ – అమరావతి, మే 8: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజీవ్‌గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) ఆధ్వర్యంలో 2024-25 విద్యాసంవత్సరానికి గానూ నాలుగు ట్రిపుల్ ఐటీ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించేందుకు ఈ రోజు (మే 8) నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. జూన్ 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖస్తు సమర్పణలకు అవకాశం ఉంటుంది. ఆర్‌జీయూ కేటీ పరిధిలో ఉన్న ఆర్‌కే వ్యాలీ క్యాంపస్, నూజివీడు క్యాంపస్, శ్రీకాకుళం క్యాంపస్, ఒంగోలు క్యాంపస్‌లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఏపీ, తెలంగాణ విద్యార్థులతో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.అయితే విద్యార్థులు తప్పనిసరిగా 2024 సంవత్సరానికి పదో తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలి. ఒక్కో క్యాంపస్‌లో వెయ్యి చొప్పున మొత్తం 4 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. 85 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకు, మిగిలిన 15 శాతం సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తారు. వీటిల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా కింద 400 సీట్లు కేటాయిస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.200, ఇతరులకు రూ.300 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ నియమావళి ప్రకారం సీట్లు కేటాయిస్తారు. ఆర్జీయూకేటీ గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదం పొందిన ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులకు మాత్రం అదనంగా 4 శాతం మార్కులు కలుపుతారు.అలాగే రెండేళ్ల పీయూసీ చదివాక, విద్యార్థులకు బయటకు వెళ్లేందుకు కూడా వెసులుబాటు కల్పిస్తారు. మెరిట్ ఆధారంగా కేటగిరీ వైజ్ ప్రాధాన్య క్రమంలో క్యాంపస్‌లు కేటాయించడం జరుగుతుంది. దరఖాస్తు సమయంలో అభ్యర్థులు ఎంచుకున్న ప్రాధాన్యత వైజ్‌గా క్యాంపస్ కేటాయిస్తారు. ఒకసారి క్యాంపస్ నిర్ధారించిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ బదిలీకి అవకాశం ఉండదు. అందువల్ల ప్రవేశం పొందిన క్యాంపస్‌లోనే విద్యార్థులు చదవాల్సి ఉంటుంది.

## అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



## బీఆర్ఎస్‌కు 12 ఎంపీ సీట్లు గెలిపిస్తే..



కల్వకుర్తి – వాస్తవ తెలంగాణ : నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానంతో పాటు 12 ఎంపీ సీట్లు గెలిపించి ఇవ్వండి.. ఆరు నెలల్లోనే కేసీఆర్ తిరిగి రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు.. గుంపు మేస్త్రీ ఇంటికి పోయే పరిస్థితి వస్తుంది అని బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్

## గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్లడం పక్కా : కేటీఆర్

ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ప్రసంగించారు.ఐదు నెలల కిందట కల్వకుర్తి, ఆమన్‌గల్‌కు వచ్చాను. ఇట్లనే లొల్లి పెట్టారు. జైపాల్ యాదవ్ గెలిచిండు అనుకున్నా.. కానీ ఏదో మోసం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిడితే మోసపోయారు. రెండు లక్షల రుణమాఫీ, బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ, రూ. 2500 ఇస్తా.. నేను నల్లబమల్ల బిడ్డను.. పాలమూరు బిడ్డను అని చెప్పి మోసం చేశారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ లూటీ మొదలైందికల్వకుర్తి శివారులో కాంగ్రెస్ ఎమ్మెల్యే.. ఐదు గ్యారెంటీలు అమలు చేశామని హోర్డింగ్ పెట్టారు. మరి రుణమాఫీ అయిందా..? రైతు భరోసా వచ్చిందా..? రూ.15 వేలు వచ్చాయా..? తులం బంగారం వచ్చిందా..? ఆడబిడ్డలకు రూ. 2500 వచ్చాయా..? స్కూటీలు వచ్చాయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ లూటీ మొదలైంది. మోచేతికి బెల్లం పెట్టి ఓట్లు వేయించుకున్నాక పట్టించుకోవడం లేదు. సిగ్గు లేకుండా రేవంత్ మాట్లాడుతున్నాడు. ఐదు గ్యారెంటీలు అమలు చేశానని బొంకుడే కాకుండా కొత్త మంత్రం మొదలుపెట్టిండు. లంకె బిందెలు ఉన్నాయని వచ్చా.. కానీ ఇక్కడ ఖాళీ కుండలు ఉన్నాయని అంటున్నాడు. లంకె బిందెల కోసం దొంగలు తిరుగుతారు. రోత మాటలు మాట్లాడుతున్నాడు. ఒక్కొక్క మాట మాట్లాడుతంటే ఇలాంటి వ్యక్తి మన సీఎం అయ్యాడా అని ఆశ్చర్యమేస్తోంది. పేగులు మెడలో వేసుకుంటా అంటున్నాడు. ఆయన ముఖ్యమంత్రా..? బోటి కొట్టేటోడా..? అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.ప్రభుత్వాన్ని నడుపుడు అంటే పాన్ డబ్బా నడిపినంతా ఈజీ కాదు..రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్.. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి అని మాట్లాడారు. మరి కల్వకుర్తిలో రియల్ ఎస్టేట్ ఎందుకు పెరగలేదు. ప్రభుత్వాన్ని నడుపుడు అంటే పాన్ డబ్బా నడిపినంతా ఈజీ కాదు. నోటికొచ్చినట్టు, ఇష్టమొచ్చినట్టు బూతులు మాట్లాడం కాదు. పరిపాలన అంటే దమ్ముండాలి. దక్షత ఉండాలి. అది ఉన్న నాయకుడు కేసీఆర్ కాబట్టి రియల్ ఎస్టేట్ పెరిగింది. భూముల ధరలు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయి. నీళ్లు వచ్చాయి. కళ్ల నుంచి కన్నీళ్లు రాలేదు. వాడేదో ఇస్తామనేసరికి ఆశపడ్డాం.. ఆగమైపోయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం - మంత్రి తుమ్మల

హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్నిమద్దతు ధరకు ప్రభుత్వం కొనుగులో చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కిసాన్ మోర్చా సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. రైతులెవరు అధైర్య పడవద్దన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని పేర్కొన్నారు. అలాగే పంద్రాగస్టు లోపు రుణ మాఫీ చేస్తామని చెప్పారు.



## సంక్షోభంలో హర్యానా సర్కార్.. షాకిచ్చిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు



వాస్తవ తెలంగాణ – ఛండీగఢ్ : లోక్‌సభ ఎన్నికల వేళ హర్యానా రాజకీయాల్లో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. నాయబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం క. ష్టాల్లో పడింది. ఇంతకాలం బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న ఆరుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ముగ్గురు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు హర్యానా గవర్నర్‌కు లేఖ రాశారు.తాము లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు స్వతంత్ర ఎమ్మెల్యేలు సోంబిర్ సంగ్వాన్, రణ్‌ధీర్ గొల్లెన్, ధరమ్‌పాల్ గొండెర్ ప్రకటించారు. ఈ మేరకు వారు రోహ్‌తక్‌లో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హూడా, హర్యానా పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ సర్కార్ విఫలమైందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు తీవ్రమయ్యాయని వీరు ఆరోపించారు.సంక్షోభంలో హర్యానా సర్కార్.. షాకిచ్చిన ముగ్గురు ఇండిపెండెంట్‌లువాస్తవ తెలంగాణ – ఛండీగఢ్ : లోక్‌సభ ఎన్నికల వేళ హర్యానా రాజకీయాల్లో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. నాయబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం క. ష్టాల్లో పడింది. ఇంతకాలం బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న ఆరుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ముగ్గురు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు హర్యానా గవర్నర్‌కు లేఖ రాశారు.తాము లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు స్వతంత్ర ఎమ్మెల్యేలు సోంబిర్ సంగ్వాన్, రణ్‌ధీర్ గొల్లెన్, ధరమ్‌పాల్ గొండెర్ ప్రకటించారు. ఈ మేరకు వారు రోహ్‌తక్‌లో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హూడా, హర్యానా పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ సర్కార్ విఫలమైందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు తీవ్రమయ్యాయని వీరు ఆరోపించారు.

## 'ఏడాదికో ప్రధాని'..



వరంగల్ –వాస్తవ తెలంగాణ : ఎన్డీయే విజయం మొదటి మూడు విడతల్లోనే తేలిపోయిందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ సీట్లు వెతుక్కోవడానికి మైక్రోస్కోప్ కావాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. 40 ఏళ్లక్రితం దేశంలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గెలిస్తే అందులో ఒకరు వరంగల్ ఎంపీ ఉండడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళిని, రామప్ప శివుడికి దండం పెట్టుకొని ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ ప్రాంతం కాకతీయుల విజయానికి ప్రతీక అన్నారు. వరంగల్ చారిత్రాత్మకమైన సీటు అని కొనియాడారు. భావితరాల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలంటే మళ్ళీ బీజేపీ రావాలన్నారు. ఫిర్ ఎక్ బార్.. మోడీ సర్కార్ అని నినదించారు.

## వరంగల్ సభలో ఇండియా కూటమిపై మోదీ

ప్రపంచమంతా అనేక విపత్తులు ఎదుర్కొంటుందని.. దేశం దృష్టశక్తుల చేతుల్లోకి వెళ్లకూడదన్నారు.10 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ఎలాంటి పాపలు చేసిందో ప్రజలు మరిచి పోలేదని గుర్తు చేశారు. కుంభకోణాలు.. బాంబ్ బ్లాస్టింగ్స్ కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధాన మంత్రులు అవుతారని ఎద్దేవ చేశారు. ఈ దేశాన్ని అలాంటి వారి చేతుల్లో పెడదామా..? అని ప్రశ్నించారు. ప్రతీ పార్టీకి ఒక ప్రధానమంత్రి అభ్యర్థి ఉన్నారని.. ఏడాదికి ఓ ప్రధాని చొప్పున ఉంటే ఈ దేశ భవిష్యత్ ఏమై పోతుందో ఆలోచించండని సూచించారు. ఇండియా కూటమికి చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు కోరు అని విమర్శించారు. లోక్ సభ ఎన్నికలు అయిపోగానే కాంగ్రెస్ రుణమాఫీ వట్టి మాటే అని తెలిపారు. సనాతన ధర్మాన్ని తిడుతున్న కాంగ్రెస్ నాయకులు దేవుళ్ళ మీద ఒట్లు పెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విశ్వాసఘాతక పార్టీ అని విమర్శించారు. తెలంగాణలో విద్యుత్ కోతలు పెరిగాయన్నారు. ఇక అభివృద్ధి అయితే ఆగిపోయిందని అలాగే సర్కారు ఖజానా ఖాళీ అయిందన్నారు.ఆర్ ఆర్ ట్యాక్స్ పేరిట..తెలంగాణ ప్రజల డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల ఇళ్లలో నోట్ల కట్టలు బయటపడుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ దృష్టిలో రాజ్యాంగానికి విలువ లేదన్నారు. చట్టాన్ని సవరించైనా సరే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని చూస్తుందన్నారు.ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ విస్మరిస్తుందని ఆరోపించారు. సమ్మక్క సారక్క యునివర్సిటీ నిర్వహణ విషయంలో కాంగ్రెస్ అడ్డుపడుతుందని తెలిపారు. దళిత సామాజికవర్గానికి చెందిన రామ్?నాథ్ కొవిద్?ను.. రెండోసారి ఆదివాసీ?ని రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదే అని చెప్పారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటేసి గెలిపించండి






**-పారిశ్రామిక వేత్తల అన్ని రకాల నమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**
**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ,ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్, మే 8 (వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పలువురు కోరారు.పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుతో పారిశ్రామిక వేత్తల అన్ని రకాల సమస్యలను పరిష్కారం అవుతాయన్నారు.పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లి పారిశ్రామిక వేత్తలతో ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. పారిశ్రామిక వేత్తల సమ్మేళనానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి ,ఛైర్మెన్ రోషి రెడ్డి ,శ్రీధర్ రెడ్డి ,ధనపాల్ రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,రాఘవ రెడ్డి ,కే ఈ ప్రసాద్ , కోర్డినేటర్ ,సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ బూత్ నంబర్ 35,36,37 లల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లోనే మంచినీటి కొరత, కరెంటు కోతలు మొదలయ్యేయని రైతుబంధు వేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఆసరా పెన్షన్లను నాలుగు వేలకు పెంచుదామని ప్రజలను మోసం చేశారని టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 2016 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బంక వెంకటేష్ ,దామోదర్ ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యం నగర్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యం నగర్ లో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు.మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డ్రైనేజీ పొంగి ఇంట్లోకి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. ఈ రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.వెంటనే ఈ ఈ తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి రాజీ రెడ్డి ,రహీమ్ ,సాయి రెడ్డి, కాలనీ వాసులు నాగేందర్, శ్రీహరి గౌడ్ ,దాసు ,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీరు 12 సీట్లు ఇస్తే రాష్ట్ర రాజకీయాలను కెసిఆర్ శాసిస్తారు

- బిజెపి బీఆర్ఎస్ ఒక్కటైతే మా చెల్లె 50 రోజులుగా జైల్లో ఎందుకు ఉంటది
- మైనారిటీలకు అండగా బిఆర్ఎస్ పార్టీ నిలబడింది
- ఈటెల రాజేందర్ పట్నం సునీత రెడ్డి నాన్ లోకల్ వ్యక్తులు గెలవగానే అందుబాటులో ఉండరు స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి
- బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





ఉప్పల్, మే 8( వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారక రామారావు పాల్గొన్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ బంజారా ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఓటు వేసే ముందు ఒక్కసారి కచ్చితంగా ఆలోచించాలె. ఎవరి ఓటు వేస్తే మనకు ప్రయోజనం అవుతుందన్నది.10 క్రితం బడేభాయ్ మోడీ ఎన్నో హామీలు ఇచ్చిండు. రూ. 15 లక్షలు అన్నాడు. ఎవరి అకౌంట్లోనైనా పైసలు పడ్డాయా? ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం డబుల్, ప్రతి ఒక్కరికి ఇళ్లు, ప్రతి ఇంటి నల్లా, బుల్లెట్ ట్రైన్ అని చాలా చెప్పిండు. ఒక్క హామీ అయినా అమలు అయ్యిందా? ఏమీ చేయలేదు. మోడీ చేస్తోంది ఒక్కటే మనుషుల మనసులో విషం నింపి రాజకీయాలు చేస్తుండు. ముస్లింలకు, పేదలకు ఏమీ చేశావని ప్రధానిని అడిగితే చెప్పుకోవటానికి ఒక్క పని కూడా లేదు. కేసీఆర్ హిందువు. ఆయన ధర్మాన్ని పాటించారు. కానీ రాజకీయాల్లో మతాన్ని వాడుకోలేదు.రంజాన్ తోఫా మీకు వచ్చిందా? మహిళలకు రూ. 2500 వచ్చాయా?కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు నమ్మటంతో ప్రజలు మనల్ని ఓడించారు. పర్వాలేదు.హైదరాబాద్ లో మీరు నమ్మలేదు. ఒక్కసీటుకు కూడా కాంగ్రెస్ కు ఇవ్వలేదు. కానీ గత పదేళ్లలో నీళు , కరెంట్ కష్టాలు ఉండేనా? ఒక్కసారి ఆలోచించండి.కాంగ్రెస్ వచ్చిన నాలుగున్నర నెలల్లోనే కరెంట్, నీళ్ల కష్టాలు మొదలైనయ్. హిందూ, ముస్లిం అని ఎప్పుడు కేసీఆర్ చూడలేదు. మనిషిని మనిషిగా చూసి వారి కోసం పని చేశారు.కేసీఆర్ పాలనలో మత సామరస్యాన్ని కాపాడారు. ఒక్కసారి కర్ఫ్యూ పెట్టాల్సిన అవసరం రాలేదు. మతం పేరుతో కేసీఆర్ గారు ఎప్పుడు రాజకీయాలు చేయలేదు. 204 మైనార్టీ స్కూల్ పెట్టారు. వందకు పైగా మైనార్టీ మహిళల కోసం స్కూల్ పెట్టారు. ఒక్కో విద్యార్థి పై ఏటా లక్షా 20 వేల రూపాయలు ఖర్చు చేశారు. ఎందుకంటే పేద విద్యార్థులు కూడా ప్రపంచంతో పోటీ పడాలని ఆయన భావించారు. మైనార్టీ ల కోసం 204 స్కూల్ పెట్టిన రాష్ట్రం దేశంలో ఎక్కడైనా ఉందా? కాంగ్రెస్ కు గతంలో ఎన్నో ఏళ్లు మీరు అవకాశం ఇచ్చారు. దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎందుకు ఇంకా ముస్లింలు పేదరికంలోనే ఉన్నారు. కాంగ్రెస్ ను మీరు నమ్మి ఓటు వేసినప్పుడల్లా...ఆ పార్టీ మిమ్మల్ని మోసం చేసింది. ఉత్తర ప్రదేశ్ లో 4 కోట్ల ముస్లింలు ఉంటే 1600 కోట్లు మాత్రమే ముస్లింలకు కోసం బడ్జెట్ పెట్టింది.బెంగాల్ దాదాపు రెండు కోట్లకు పైగా ముస్లింలు ఉంటే అక్కడ 2 వేల కోట్లు బడ్జెట్ పెట్టారు.మహారాష్ట్రలో కోటిన్నర ముస్లింలు ఉంటే 670 కోట్లు, కర్ణాటకలో 80 లక్షల ముస్లింలు ఉంటే 2 వేల కోట్లు మాత్రమే. అదే తెలంగాణలో మాత్రం 50 లక్షల ముస్లింలు ఉంటే 2 వేల 2 వందల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టింది. మైనార్టీలు, పేదలు సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసింది కేసీఆర్ మాత్రమే. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది.

50 రోజులుగా మా చెల్లెలు, కేసీఆర్ గారి కూతురు జైల్లో ఉంది. నిజంగా బీజేపీ తో మాకు ఏదైనా దోస్తీ ఉంటే మా చెల్లెలు జైల్లో ఉండేదా?మోడీ విధానం ఐతే జైల్లో ఉండాలే. లేదంటే జేబులో ఉండాలే. అందుకు ఒప్పుకోనందుకే కవిత, కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ ను జైల్లో పెట్టారు. 2014, 2018 బీజేపీ ని ఓడించిందె బీఆర్ఎస్. 2023 లో కూడా బీజేపీ తీస్ మార్ ఖాన్ లని భావించేవాళ్లందరినీ బీఆర్ఎస్సే ఓడించింది. పదేళ్ల లో మేము చేసిన పని మీ ముందు ఉంది. అందుకే తొందరపడి ఆగం కావద్దు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది కచ్చితంగా బీజేపీకే మేలు అవుతుంది. 542 సీట్లలో కాంగ్రెస్ పోటీ చేస్తుందే 300 సీట్లు. మూడు స్థానాల్లో అల్రెడీ పారిపోయారు. అమేథీ లో బీజేపీ తో పోటీ పడేందుకు రాహుల్ గాంధీ భయపడుతున్నారు.అలాంటి వ్యక్తి దేశంలో బీజేపీని ఎదుర్కొగలడా? ఒక్కసారి ఆలోచించండి. పదేళ్లలో బీజేపీ దేశంలోని కేసీఆర్, మమతా బెనర్జి, స్టాలిన్, కేజ్రీవాల్ లాంటి నాయకుల ప్రభుత్వాలను పడగొట్టాలని చూసి విఫలమైంది. అదే కాంగ్రెస్ ఉన్న రాష్ట్రాలలో మాత్రం అక్కడి ప్రభుత్వాలను సులభంగా పడగొట్టింది. అంటే బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీల నాయకులకే ఉంది. కాంగ్రెస్ కు మాత్రం లేదు. బీజేపీకి మేలు చేసేందుకే ఇక్కడ కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిని పోటీలో పెట్టింది. కేసీఆర్ ఉన్నప్పుడు తెలంగాణ బాగుండే అని మీకు అనిపిస్తోందా? ఐతే మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. 13 తారీఖు నాడు బీఆర్ఎస్ కు ఓటు వేయండి. మీరు 10-12 సీట్లు ఇస్తే చాలు. మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. ఈటల రాజేందర్, సునీత మహేందర్ రెడ్డి నాన్ లోకల్. ఎన్నికలు అయిపోగానే వాళ్లు ఇక్కడ ఉండరు.రాగిడి లక్ష్మారెడ్డి కి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించండి. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలందరూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ముస్లింలను ఓట్ల కోసం వాడుకున్నారని బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ముస్లిం మైనార్టీ సోదరులకు అండగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# సబ్ బండ వర్గాలకు అండగా నిలబడ్డ వ్యక్తిని ఆశీర్వదించి గెలిపించండి: ఈటల రాజేందర్






## - ఈటల రాజేందర్ మద్దతు ప్రకటిస్తూ కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానం

రామంతపూర్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజవర్గం రామంతపూర్ వంశరాజ్ సంఘ భవనంలో ఉప్పల్ నియోజకవర్గ బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కుల సంఘాల ఆత్మీయ సమావేశంలో మల్కాజ్ గిరి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు ఈ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మళ్లీ భారతదేశం పూర్వకాలంలో ఏ విశ్వగురు స్థానంలో ఉందో అదే విశ్వగురు స్థానం సాధించాలంటే మళ్ళీ మోడీ నే ప్రధానమంత్రి కావాలి, ఇక్కడ ఓటు వేసి గెలిపిస్తే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారు కాబట్టి వారి అండదండలు వారి సహకారం ఉంటాయి కనుక వారి వ్యక్తిగా ఇక్కడ నిలబడితే మీ ఆశీర్వాదం పొందుతే ఈ నియోజకవర్గంలో ఉన్న డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, ఫ్లైఓవర్లు, నీటి సమస్య ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా తీర్చే బాధ్యత నాది అని తెలిపారు. అలాగే మంత్రిగా పని చేసిన సమయంలో కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాలు ఉండాలని చెప్పి 78 కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించుకునేందుకు హైటెక్ సిటీ , ఉప్పల్ బగాయత్ లో భూములు ఇప్పించడానికి కృషిచేసిన వ్యక్తిని, అలాగే ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కడుపునిండా అన్నం దొరకాలని చెప్పి సన్నబియ్యం పథకం పెట్టించింది కూడా నేనే , సామాన్య కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఉంటాయో నాకు తెలుసు కాబట్టి మీయొక్క కుటుంబాల అభివృద్ధికి కృషి చేసే బిడ్డగా మీ ఆశీర్వాదంతో నన్ను ఎంపీగా గెలిపిస్తారని ఆశిస్తున్నాను. సబ్బండ కులాల ఆత్మీయత అభిమానం నాకు దొరికినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, గడ్డం సాయికిరణ్, సంఘం సూర్యారావు, మల్లేష్ వంశరాజ్, సత్యం వంశరాజ్, కృష్ణ వంశరాజ్ మరియు వడ్డెర సంఘం , ఉప్పర సంఘం , సగర సంగం , గంగపుత్ర సంఘం, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, విశ్వ బ్రాహ్మణ, కుమ్మరి, రజక, మందుల, మహేంద్ర, మాల, మాదిగ, పద్మశాలి, మరియు ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొని ఈటెల రాజేందర్ కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు

# క్రిస్టియన్ల ను చూసే, నాకు సేవాగుణం వచ్చింది:








## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మే 8( వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంటు, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ , చిలకానగర్, ఉప్పల్ కేకేఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బీర్ షెఫా అసెంబ్లీ ఆఫ్ గాడ్ చర్చ్ 35 వ వార్షికోత్సవం కార్యక్రమంలో మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేస్తుంటారు, మిమ్మల్ని చూసే నేను సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. ప్రపంచంలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారు, గొప్ప గొప్ప క్రిస్టియన్ హాస్పిటల్స్ ఉన్నాయి. చిన్నప్పుడు క్రిస్టియన్ కాన్వెంట్లో చదవాలని ఉండేది కానీ, జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్నాను. మా అమ్మగారు మధుర ట్రస్ట్ పేరు మీద వేలాది మంది స్టూడెంట్స్ ని చదివించాను, వేలాది మందికి ఉచితంగా ఆపరేషన్ లు చేయించాను,ఎన్నో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశాను. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉన్నాను. ప్రభువు ఆశీస్సులతో ఎంపీగా పోటీ చేస్తున్నారు. క్రిస్టియన్ల ను చూసే, సేవాగుణం వచ్చింది గత 25 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నాను. పార్లమెంట్ ఎన్నికలలో ఆశీర్వదించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ చర్చి ఫాస్టర్ నతానియేలు , ప్రభాకర్ , క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మధ్యాహ్న భోజనం చేసిన మాజీ మంత్రి కేటీఆర్ - మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధి లో ఎన్నికల ప్రచార సరళిని అడిగి తెలుసుకున్న కేటీఆర్







ఉప్పల్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఎన్నికల ప్రచార సరళిని తెలుసుకోవడం జరిగింది. ఓటింగ్ శాతం పెరిగేలా నాయకులు కార్యకర్తలు తగిన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నాలుగు రోజులు విస్తృతంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లారెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎన్నికల ఇంఛార్జి ఎండి జాంగిర్ పాషా , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ,సాయి జెన్ శేఖర్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య , గంధం జోష్ణ నాగేశ్వరరావు ,డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఉద్యమకారులు మహిళ సోదరీమణులు ,యువత కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చేగుంటలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం.



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్

ప్రతినిధి సోమ ప్రవీణ్.

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ,కేసీఆర్ చేసిఅభివృద్ధి పనులను ఓటర్లకు విన్నవించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు, ఆరు గ్యారంటీలో అమలు కానీ, కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా, బుద్ధి చెప్పాలని కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, లక్ష రూపాయలు ఇస్తారని ,కళ్ళుబోలి మాటలు చెప్పిన రేవంత్ రెడ్డికి, ఈపార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఇంటింట ప్రచార భాగంలో చెప్పడం జరిగింది. పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని చేగుంటలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంలో చేగుంట తిరుగుతూ ఇదివరకు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ఇట్టికార్యక్రమంలో, మాజీ సర్పంచ్ మంచిగట్ల శ్రీనివాస్, చేగుంట మండల అధ్యక్షుడు ఎర్ర యాదగిరి,టెలిగ్గ బోర్డు మెంబర్ సోమసత్యనారాయణ, సింగ్ లక్ష్మణ్, పొట్టి బాబు, డిష్ రాజు,అన్నం రవి,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ బండ వర్గాలకు అండగా నిలబడ్డ వ్యక్తిని ఆశీర్వదించి గెలిపించండి: ఈటల రాజేందర్ - ఈటల రాజేందర్ మద్దతు ప్రకటిస్తూ కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానం





రామంతపూర్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజవర్గం రామంతపూర్ వంశరాజ్ సంఘ భవనంలో ఉప్పల్ నియోజకవర్గ బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కుల సంఘాల ఆత్మీయ సమావేశంలో మల్కాజ్ గిరి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు ఈ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మళ్లీ భారతదేశం పూర్వకాలంలో ఏ విశ్వగురు స్థానంలో ఉందో అదే విశ్వగురు స్థానం సాధించాలంటే మళ్ళీ మోడీ నే ప్రధానమంత్రి కావాలి, ఇక్కడ ఓటు వేసి గెలిపిస్తే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారు కాబట్టి వారి అండదండలు వారి సహకారం ఉంటాయి కనుక వారి వ్యక్తిగా ఇక్కడ నిలబడితే మీ ఆశీర్వాదం పొందుతే ఈ నియోజకవర్గంలో ఉన్న డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, ఫ్లైఓవర్లు, నీటి సమస్య ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా తీర్చే బాధ్యత నాది అని తెలిపారు. అలాగే మంత్రిగా పని చేసిన సమయంలో కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాలు ఉండాలని చెప్పి 78 కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించుకునేందుకు హైటెక్ సిటీ , ఉప్పల్ బగాయత్ లో భూములు ఇప్పించడానికి కృషిచేసిన వ్యక్తిని, అలాగే ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కడుపునిండా అన్నం దొరకాలని చెప్పి సన్నబియ్యం పథకం పెట్టించింది కూడా నేనే , సామాన్య కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఉంటాయో నాకు తెలుసు కాబట్టి మీయొక్క కుటుంబాల అభివృద్ధికి కృషి చేసే బిడ్డగా మీ ఆశీర్వాదంతో నన్ను ఎంపీగా గెలిపిస్తారని ఆశిస్తున్నాను. సబ్బండ కులాల ఆత్మీయత అభిమానం నాకు దొరికినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, గడ్డం సాయికిరణ్, సంఘం సూర్యారావు, మల్లేష్ వంశరాజ్, సత్యం వంశరాజ్, కృష్ణ వంశరాజ్ మరియు వడ్డెర సంఘం , ఉప్పర సంఘం , సగర సంగం , గంగపుత్ర సంఘం, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, విశ్వ బ్రాహ్మణ, కుమ్మరి, రజక, మందుల, మహేంద్ర, మాల, మాదిగ, పద్మశాలి, మరియు ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొని ఈటెల రాజేందర్ కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు.

# ఈటల రాజేందర్ గెలుపుకై కామాక్షి పురంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు ప్రచారం





రామంతపూర్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం రామంతపూర్, కామాక్షి పురం బూత్ నంబర్స్ 313,314 బూత్ ల పరిధిలో అధ్యక్షులు కల్మ కళ్ళ లింగం, తమ్మలి రవి, వులు గొండ నారాయణ దాస్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు పాల్గొని మల్కాజ్గిరి పార్లమెంట్లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గడ్డం సాయికిరణ్, నాగరాజు, దుర్గేష్, నరసింహ, కురుమూర్తి, శ్రీనివాస్, రాములు, మహిళా నాయకురాలు శీలం సుధా రాణి,రూప, పలుగుల అంజయ్య, దర్శనాల సుధాకర్, జట్టా సాయి ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివశంకర మహాంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ







ఉప్పల్, మే 8 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ శ్రీ శివశంకర మహాంకాళి దేవాలయంలో చైత్ర మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహాంకాళి దేవి ప్రత్యేక అలంకరణ అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించి అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్ష పతి,రాజు గొపాల్ చారి,వల్లెర్ల గోపి,చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం,శ్రీనివాస్,శ్రీధర్, గౌతమ్,శామీర్ పేట హనుమంతు రెడ్డి,పి.రామేశ్,క్రిష్ణా రెడ్డి,బుత్కూరి సాయి కుమార్ గౌడ్, సురేష్, మహేష్ చారి,పోతగొని నర్సింగ్ గౌడ్, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్,రాజు ,తురయి దాస్,రమేష్ చారి,గుముడెల్లి క్రిష్ణ,సంతోష్,సాయి,నర్సింగ్ రావు,మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్,మందుముల అంజిరెడ్డి,ముదిగొండ రావి, అంజిరెడ్డి, కృష్ణచారి, శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణమోహన్ ,క్రిష్ణ రెడ్డి, పసుపు నెటి రమేష్,,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ అరాచక పాలన

## మోదీది అరాచక పాలన

## -బీజేపీ కి ఓటేస్తే మన పిల్లలకు భవిష్యత్తు ఉండదు



-ఏఎస్సార్ ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి – రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

ఖమ్మం వాస్తవ తెలంగాణ : ఖమ్మం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోదీ అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి విమర్శించారు. బుధవారం నగరంలోని శ్రీశ్రీ హోటల్ లో జరిగిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ వస్తే.. హిందువుల తాళిబొట్లు తీసి ముస్లింలకు ఇస్తారని దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం మారుస్తారంట..అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే.. పరిపాలన దిక్సూచిగా నిలిచే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తోందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకురాబోతోందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసేలా విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నేత దొడ్డ నగేష్ అధ్యక్షతన.. జరిగిన ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, వద్దే బోయిన నరసింహారావు, ఏ ఎస్ ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, నాయకులు ఎండీ.ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి.కన్నెకంటి వెంకటేశ్వరాచారి



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ లి భువనగిరి పరిధిలోని రాయగిరి లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కన్నెకంటి వెంకటేశ్వరాచారి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పాల్గొంటారని భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కూనూరు సుధాకర్ నకిరేకంటి సుదర్శన్ చిన్నపాక స్వామి సుర్వి హరిబాబు గురుకు సైదులు బోడ యాదగిరి కర్నాటి నరేష్ నేత నూకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ ఎంపీ గెలుపు ఖాయం. జిల్లా నాయకులు శ్రీమన్నారాయణ



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ లియాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ జిల్లా నాయకులు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందునూరి రవీందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





చిలుకా నగర్, మే 8 (వాస్తవ తెలంగాణ న్యూస్ ): చిలుకా నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందునూరి రవీందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ లు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు

# : పట్టపగలే దొంగ హల్ చల్



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ లియాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో గత కొన్ని నెలలుగా గ్రామంలోని జుట్టు బావి వద్ద ఉన్నటువంటి వ్యవసాయ పనిముట్లు బావి మోటర్లు ట్రాక్టర్ వీల్స్ ట్రాక్టర్ బ్యాటరీలు తదితర వస్తువులను గుర్తుతెలియని దొంగలు దొంగలిస్తున్నారు దీనితో రైతు రామచంద్రారెడ్డి. ఆందోళన గురవుతున్నాడు. కాగా గత నెలలో తన వ్యవసాయ బావిలో మోటర్ ను ఇద్దరు దొంగలు దొంగిలిస్తుండగా స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో చెప్పారు. అదే తరహాలో గత రెండు రోజులుగా తన కోళ్ల ఫామ్ లో ఉన్నటువంటి పైపులు మిషన్ మోటార్స్ సంబంధించిన కొన్ని వస్తువులు దొంగతనాన్ని గురవుతున్నాయి. ఇదేమిటని రైతు ఆందోళన చెందుతున్న తరుణంలో బుధవారం రోజున మధ్యాహ్నం సుమారుగా రెండు గంటల ప్రాంతంలో చిట్యాల పట్టణానికి చెందిన మంద కుమార్ అనే వ్యక్తి. కోళ్ల ఫామ్ లో చొరబడి పైపులు దొంగిలిస్తుండగా రైతు రామచంద్రారెడ్డి చాకచక్యం తో పట్టుకొని స్థానికుల సహాయంతో రామన్నపేట పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నారు.

# రేణుకా చౌదరి మరియురఘురాంరెడ్డి మర్యాదపూర్వకంగాల్సిన మహిళా కాంగ్రెస్ నాయకు రాలు మాధవి రెడ్డి



కూసుమంచి – వాస్తవ తెలంగాణ : గౌరవ కేంద్ర మాజీమంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి గారిని మరియు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురామ్ రెడ్డి గారిని శ్రీమతి రేణుకా చౌదరి గారి ఖమ్మం క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవి రెడ్డి

# ఎదల పక్షాన నిలబడే సిపిఎంఅభ్యర్థి ఎండి జాంగిర్ ని గెలిపించండి



